# మత్తయి 5:1-16

1. ఆయన ఆ జనసమూహములను చూచి కొండయెక్కి కూర్చుండగా ఆయన శిష్యు లాయనయొద్దకు వచ్చిరి.
2. అప్పుడాయన నోరుతెరచి ఇలాగ బోధింపసాగెను.
3. ఆత్మవిషయమై దీనులైనవారు ధన్యులు; పరలోకరాజ్యము వారిది.
4. ధుఃఖపడువారు ధన్యులు; వారు ఓదార్చబడుదురు.
5. సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతంత్రించుకొందురు.
6. నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు.
7. కనికరము గలవారు ధన్యులు; వారు కనికరము పొందుదురు.
8. హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు.
9. సమాధాన పరచువారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు.
10. నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది.
11. నా నిమిత్తము జనులు మిమ్మును నింధించి హింసించి మీమీద అపద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు.
12. సంతోషించి ఆనందించుడి పరలోకమందు మీ ఫలము అధికమగును ఇలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి.
13. మీరు లోకమునకు ఉప్పైయున్నారు. ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారముపొందును? అది బయట పారవేయబడి మనుష్యుల చేత త్రొక్కబడుటకే గాని దేనికి పనికిరాదు.
14. మీరు లోకమునకు వెలుగైయున్నారు; కొండమీదనుండు పట్టణము మరుగైయుండనేరదు.
15. మనష్యులు దీపము వెలిగించి కుంచము క్రింద పెట్టరు కాని అది యింటనుండు వారికందరికి వెలుగిచ్చుటకై దీపస్తంభముమీదనే పెట్టుదురు.
16. మనుష్యులు మీ సత్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనీయ్యుడి.

R 2205:6 , 2234:5 , 2240:1